నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

మంగళవారం 2 జనవరి 2024
TUESDAY, JANUARY 2, 2024
VIKARABAD
పేజీలు : 8
PAGES




మొయినాబాద్‌లోని చిలుకూరు బాలాజీ ఆలయంలో పోటెత్తిన భక్తులు

# నూతనంగా..

## 2024కు స్వాగతం పలుకుతూ జిల్లాలో ఉర్రూతలూగేలా వేడుకలు

- కొత్త సంవత్సరం అనుకూలిస్తుందని వివిధ వర్గాల ఆశాభావం
- కిటకిటలాడిన మాంసం, మద్యం, బేకరీలు, హోటళ్లు
- సోమవారం ఆలయాలకు పోటెత్తిన భక్త జనం
- సెలవు కావడంతో ఇంట్లోనే.. కుటుంబ సభ్యులతో కలిసి కొత్త సంవత్సరం వేడుకలు
- జిల్లావ్యాప్తంగా ఆడంబరంగా సాగిన న్యూ ఇయర్ సంబురాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..

న్యూ ఇయర్ వేడుకలు జిల్లాలో జోరుగా సాగాయి. బైక్‌ల హోరు.. రోడ్లపై యువత జోష్ కొనసాగింది. ఇండ్ల ముంగిట ఆడపడుచులు రంగ వల్లులు వేసి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. ఇంటింటా న్యూ ఇయర్ వేడుకల కాంతులు విరజిమ్మాయి. అవుట్‌డోర్ పార్టీలు.. డీజేల మోతలు యువతను ఉర్రూతలూగించాయి. గెస్ట్ హౌస్‌లు, రిసార్టులు, పార్కులు, క్లబ్‌లు, స్టార్ హోటల్స్, కన్వెన్షన్లలో సంబురాలు అంబరాన్నంటిన వేళ.. న్యూ ఇయర్ 2024ను ఆహ్వానించారు. వైన్స్ దుకాణాలు, మాంసం, మద్యం, బేకరీలు, హోటళ్లు కిటకిటలాడాయి. అక్కడక్కడా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా వేడుకలు ప్రశాంతంగా జరుగడంతో పోలీస్‌శాఖ సైతం ఊపిరిపీల్చుకున్నది. సోమవారం కూడా సెలవు దినం కావడంతో చాలా మంది ఇంట్లోనే, కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలను జరుపుకొంటే.. మరికొందరు దగ్గరలోని పర్యాటక ప్రాంతాలకు వెళ్లి ఎంజాయ్ చేశారు. వివిధ ప్రాంతాల్లో ఆలయాలకు సైతం భక్తులు పోటెత్తారు.

– రంగారెడ్డి, జనవరి 1 (నమస్తే తెలంగాణ)




పెద్దేముల్ మండలంలోని రేగొండి గ్రామంలో దరఖాస్తులు ఇస్తున్న గ్రామస్తులు(ఫైల్)

## మూడు రోజుల్లో దరఖాస్తులు

# 87,458

- ‘ప్రజాపాలన’లో కొత్త రేషన్ కార్డు దరఖాస్తులే అధికం
- ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి పథకాలకూ అత్యధికంగా దరఖాస్తులు
- కొత్త రేషన్‌కార్డులను త్వరలో జారీ చేసే యోచనలో ప్రభుత్వం
- ఇప్పటివరకు 262 గ్రామపంచాయతీలు, 41 వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ పూర్తి
- మూడు రోజుల్లో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న 93,761 కుటుంబాలు
- దరఖాస్తుల స్వీకరణకు తహసీల్దార్లు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో బృందాలు

8

ప్రజాపాలన కార్యక్రమానికి దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. అభయహస్తం పథకాలకు తెల్లరేషన్ కార్డు తప్పనిసరి కావడంతో ప్రజలు అధికంగా రేషన్ కార్డుల కోసమే దరఖాస్తు చేసుకుంటున్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులను జారీ చేసేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్లు ‘ప్రజాపాలన’లో అధికారులు పేర్కొంటున్నారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి పథకాలకూ అత్యధికంగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. వికారాబాద్ జిల్లాలోని 262 గ్రామపంచాయతీలు, వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీల్లోని 41 వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తైంది. ఈ మూడు రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో 93,761 కుటుంబాలు పాల్గొనగా, 87,458 దరఖాస్తులు వచ్చాయి. తహసీల్దార్లు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బృందాలను జిల్లా యంత్రాంగం నియమించింది. రెవెన్యూ, వ్యవసాయ, విద్య, వైద్య, విద్యుత్తు, పౌరసరఫరాల శాఖల అధికారులతో ఎంపీడీవోలు, తహసీల్దార్లు బృందాలను ఏర్పాటు చేశారు. ‘ప్రజాపాలన’లో దరఖాస్తు చేసుకోనివారు సంబంధిత మండల, మున్సిపాలిటీ కార్యాలయాల్లో దరఖాస్తులను ఇవ్వవచ్చని అధికారులు సూచిస్తున్నారు.

– వికారాబాద్, జనవరి 1 (నమస్తే తెలంగాణ)



కడ్తాల్‌లో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళలు



వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి నందిఘాట్ వద్ద ఎంజాయ్ చేస్తున్న యువత

# తాగారు.. ఊదారు..

- గ్రేటర్‌లో డీడీకి చిక్కిన 3 వేల మంది
- కౌన్సెలింగ్ కోసం పరుగులు తీసిన మందుబాబులు
- మద్యం మత్తులో వ్యక్తికి టక్కరిచ్చిన కానిస్టేబుల్, ఓ వ్యక్తి దుర్మరణం
- చల్లని బిర్యానీ, ఉడకని ముక్కలంటూ ఘర్షణ

8



కొడంగల్ మండలంలోని పెద్దనందిగామలో దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చిన జనం(ఫైల్)




ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో మందుబాబులకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు